క్లుప్తంగా

విజిలెన్స్ తనిఖీలు



గోడౌన్‌లోని స్టాకు వివరాలను నమోదు చేస్తున్న విజిలెన్స్ ఎస్ఐ రామకృష్ణ నాయక్

చంద్రగిరి: చంద్రగిరిలోని పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. సీఐ వెంకటరవి పర్యవేక్షణలో ఎస్ఐ రామకృష్ణ నాయక్ తన సిబ్బందితో కలిసి గోడౌన్ ఇన్‌చార్జి ప్రసాద్ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. స్టాకు ఉందా.. లేదా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గతంలో చంద్రగిరి గోడౌన్‌లో భారీగా స్టాకు గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో తనిఖీలు చేయడం చర్చనీయాంశంగా మారింది. .

ఆధ్యాత్మిక క్రమశిక్షణతో సమాజ శ్రేయస్సు



మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ డీజీఎం శర్మ

–యూనియన్ బ్యాంక్ డీజీఎం శర్మ

తిరుపతి కల్చరల్: ఆర్థిక, ఆధ్యాత్మిక క్రమశిక్షణ సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకమని, ఆ దిశగా మహిళలు ముందడుగు వేయాలని యూనియన్ బ్యాంక్ డీజీఎం శర్మ పిలుపునిచ్చారు. రాస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సామూహిక లక్ష్మీపూజ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీజీఎం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు ద్వారా అందిస్తున్న ఆర్థిక సేవలు, పథకాల అమలు గురించి తెలియజేశారు. తొలుత అమ్మవారి సంకీర్తనలాపనతో లక్ష్మీదేవి వ్రతపూజలు చేశారు. కార్యక్రమంలో రాస్ సంయుక్త కార్యదర్శి మమత, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, గిరిధర్, రాస్ అధికారులు నాగరాజు, బాలాజీరెడ్డి, రవి, వెంకటేష్, వాణి, భార్గవి, వనజ, మహిళలు పాల్గొన్నారు.

రాయితీతో బిందుసేద్య పరికరాలు



సతీష్

తిరుపతి అర్బన్ : బావి లేదా బోరు ఉన్న ఎస్సీ, ఎస్టీలకు వందశాతం రాయితీతో బిందుసేద్య పరికరాలను అందిస్తామని మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారి సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 5 ఎకరాల లోపు ఉన్న రైతుకు మాత్రమే ఉచితంగా ఇస్తామని చెప్పారు. మరోవైపు మామిడి, బత్తాయి, నిమ్మ, సపోట, కూరగాయలు, మిరప, ఆయిల్ పామ్, చెరకు, మల్బరీ పంటలు సాగు చేస్తున్న వారికి మాత్రమే ఉచితంగా ఇస్తామని స్పష్టం చేశారు. 5 ఎకరాల పైన 10 ఎకరాల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీలతో పాటు ఇతర కులాలకు చెందిన రైతులకు 90 శాతం రాయితీ ఉంటుందని చెప్పారు. అలాగే 10 ఎకరాలు పైన ఉన్న అన్ని కులాలకు చెందిన రైతులకు 50 శాతం మాత్రమే రాయితీ ఉంటుందని చెప్పారు. అయితే స్ప్రింక్లర్లకు మాత్రం 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు 50 శాతం రాయితీ మాత్రమే ఉంటుందని చెప్పారు. వీరు వేరుశెనగ, మినుము పంటలు మాత్రమే సాగుచేయాల్సి ఉంటుందని వెల్లడించారు. జిల్లాలో 4 వేల ఎకరాలకు పరికరాలు వచ్చాయని, ఆసక్తి ఉన్న వారు ఆయా పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

రామచంద్రాపురం: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఢిల్లీరాణి, తహసీల్దార్ మధుసూదన్ రావు, మండలఅధికారులు,ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

73 మందికి జరిమానా

తిరుపతి లీగల్: తిరుమలలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం తదితర నేరాలకు పాల్పడిన 73 మందికి 41,500 రూపాయలు జరిమానా విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.కోటేశ్వరరావు శుక్రవారం తిరుమల క్యాంపు కోర్టులో తీర్పు చెప్పారు. తిరుమల టూ టౌన్ పోలీసులు 38 మందిపై, వన్ టౌన్ పోలీసులు 25 మందిపై, తిరుమల ట్రాఫిక్ పోలీసులు పదిమందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధికంగా క్రిమినల్ కేసులు పరిష్కరించేందుకు సహకరించాలని తిరుపతి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోటేశ్వరరావు పోలీస్ అధికారులను కోరారు. శుక్రవారం న్యాయమూర్తి, తిరుమల వన్ టౌన్, టూ టౌన్, ట్రాఫిక్ స్టేషన్,తిరుపతి ఈస్ట్, ఇతర పోలీస్ స్టేషన్ల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

మాతృ భాషకు పట్టం కడదాం

- తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షుడు సాకం పిలుపు

తిరుపతి కల్చరల్: తెలుగుభాష, తెలుగు జాతి ప్రశస్తిని కాపాడుకోవాలనే తపన కుటుంబం నుంచే మొదలవ్వాలని, తద్వారా పిల్లలకు స్ఫూర్తి రగిలించి, భాషకు పట్టం కట్టే దిశగా అందరూ కృషి చేయాలని తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సాకం నాగరాజు పిలుపునిచ్చారు. తెలుగు భాషోద్యమ దినోత్సవం పురస్కరించుకుని ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్దనున్న తెలుగు తల్లి విగ్రహానికి పలువురు సాహితీవేత్తలు పూలమాలలు వేసి జేజేలు పలికారు. సాకంతోపాటు శంకరంబాడి సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మస్తానమ్మ మాట్లాడారు. తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షుడు తమటం రామచంద్రారెడ్డి, భాషాప్రియులు, సాహితీవేత్తలు వి.జయరాం, ప్రసాద్, నాగయ్య, ధనలక్ష్మి, వాకా ప్రసాద్, విద్యార్థులు లతీఫా, అయేషా, అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

ఎంజీఎంలో..

తిరుపతి సిటీ: స్థానిక బైరాగిపట్టెడలోని మహాత్మా గాంధీ మునిసిపల్ హైస్కూల్‌లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బండి మధుసూదనరెడ్డి మాట్లాడారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. టీచర్లు మరుతిదేవి, కుమార్, అరుణ, విజయకుమారి, గౌరీశంకర్, రేణుకాదేవి, మునయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

తిరుపతి సిటీ: పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాలలో ఆ ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను స్మరించారు. అధ్యాపకురాలు డాక్టర్ క్రిష్ణవేణి తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు. ఇక, ఎస్వీ జూనియర్ కళాశాలలో..అధ్యాపకులు, రచయిత డాక్టర్ సీఎల్ చెన్నారెడ్డి రచించిన కవితా పుస్తకాలను ప్రిన్సిపల్, అధ్యాపకులు ఆవిష్కరించి ఆయనను సత్కరించారు. అలాగే జాతీయ సంస్కృత వర్సిటీలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ప్రసంగించారు.



ఎంజీఎం స్కూల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులతో టీచర్లు

ప్రధాన తపాలా కార్యాలయం వద్ద..

తిరుపతి గాంధీ రోడ్డు: తిరుపతిలో ప్రధాన తపాలా కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, భాషాభిమానులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రామ్మూర్తి సేవలను స్మరించారు. బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, కట్టమంచి చంద్రబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, జయంత్ కుమార్, తిమ్మిశెట్టి చంద్రశేఖర రాయల్, విగ్రహాల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ భాషను ఆదరిద్దాం

తిరుపతి కల్చరల్: మనిషిని సమున్నతంగా తీర్చిదిద్దే పరిపూర్ణమైన అమ్మ భాషను అందరూ ఆదరించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం జిల్లా రచయితల సంఘం, ఈతరం కవితా వేదిక బైరాగిపట్టెడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో తెలుగు భాషా దినోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించాయి. పరిశోధక విద్యార్థి గరికపాటి రమేష్‌బాబు, జిల్లా రచయిత సంఘం అధ్యక్షుడు సాకం నాగరాజు, ఈతరం కవితా వేదిక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రసంగించారు. కార్యక్రమంలో ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు మల్లేశ్వరరావు, పలువురు సాహితీవేత్తలు, రచయితలు, కవులు నెమిలేటి కిట్టన్న, రెడ్డిపల్లి షాజహాన్, వాకా ప్రసాద్, పేరూరు బాలసుబ్రమణ్యం, ఆర్‌సీ.కృష్ణస్వామి రాజు, జి.చంద్రశేఖర్ నాయుడు, వెంకటరమణ ప్రసాద్, కాంతారావు, ఓబుల్‌రెడ్డి, గజేంద్ర, శ్రీనివాసరావు, విశ్వనాథరెడ్డి, ఓపీ.రమణ, పలువురు భాషా ప్రియులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తిరుపతి రూరల్ : మండలంలోని ముత్యాలరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఆర్ హరినాథ్‌రెడ్డి విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. తెలుగు ఉపాధ్యాయులు దుర్గా బాలు విజయ శేఖర్ రెడ్డి మరియు పీఈటీ, హిమబిందు, టీచర్లు పాల్గొన్నారు.

మహిళా యూనివర్సిటీలో...



తెలుగుతల్లికి జేజేలు పలుకుతున్న పలు సాహితీ సంస్థల ప్రతినిధులు



ప్రసంగిస్తున్న ఎస్పీడబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్



జాతీయ సంస్కృత వర్సిటీలో..

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలుగు అధ్యయన శాఖ సహాయ ఆచార్యులు సుభాషిణి మాట్లాడారు.



గిడుగు రామ్మూర్తికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మాట్లాడుతున్న జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు



ఎంఆర్ పల్లి జడ్పీ హైస్కూల్లో..



ఎస్వీ జూనియర్ కళాశాలలో రచయిత డాక్టర్ సీఎల్ చెన్నారెడ్డిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

నోటీస్ బోర్డు

- రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు బాలాజీ కాలనీలోని ఎస్వీసీసీ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా.
- చంద్రగిరి బైపాస్ నూర్ జంక్షన్ నుంచి టవర్ క్లాక్ మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ఉదయం 10 గంటలకు మహిళలతో స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ.
- టీటీడీ పరిపాలన భవనం ఆవరణలోని టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు సంఘ సర్వసభ్య సమావేశం.

మందు కొట్టి డ్రైవింగ్ చేస్తే ఇంతే..!

తిరుపతి లీగల్: మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడుపుతున్న కేసుల్లో 13 మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు చెప్పారు. తిరుపతిలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించి, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరచగా జడ్జి వారికి జరిమానాలు విధించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించరూ!

తిరుపతి తుడా: రుయా, మెడికల్ కాలేజీ, మెటర్నిటీ హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మికుల కాంట్రాక్ట్ పూర్తయిందని, యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రుయా సూపరింటెండెంట్, ప్రిన్సిపల్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడారు. కార్మికులకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే కట్ చేసిన కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు, యాజమాన్యం చెల్లించవలసిన డబ్బులు పీఎఫ్ ఖాతాలలో జమ చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని పరిష్కరించే వరకూ కాంట్రాక్టర్ డిపాజిట్ విడుదల చేయకుండా పెండింగ్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి మహేంద్ర, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టండి

–అధికారులను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ మౌర్య

తిరుపతి తుడా: అలిపిరి, రుయా పరిసర ప్రాంతాల్లో వాహనచోదకులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులు మేరకు శుక్రవారం రుయా హాస్పిటల్ నుంచి అలిపిరి, జూ పార్కు మార్గంలో ఫుట్‌పాత్, రోడ్లపై ఉన్న తోపుడు బండ్లు, పసుపు-కుంకుమ వ్యాపారం చేస్తున్న వారిని అధికారులతో కలసి కమిషనర్ వారితో మాట్లాడారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో ఇక్కడి సమస్యలకు చెక్ పెట్టాలన్నారు. వ్యాపారస్తులకు ప్రత్యేకంగా వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ మధు, ఏసీపీ మధు, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



చిరువ్యాపారులతో మాట్లాడుతున్న కమిషనర్

జన బాహుళ్యంలోకి అన్నమయ్య కీర్తనలు

–రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు ఆడిషన్స్
– టీటీడీ ఈఓ శ్యామలరావు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: అన్నమయ్య కీర్తనలు జన బాహుళ్యంలో విస్తృతంగా తీసుకెళ్లేందుకుగాను రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహహణకు సంబంధించి ఆడిషన్స్‌కు పూనుకోవాలని టీటీడీ ఈఓ శ్యామలరావు ఆదేశించారు. శుక్రవారం స్థానిక టీటీడీ పరిపాలన భవనంలోని తన కార్యాలయంలో ధార్మిక ప్రాజెక్టుల పనితీరుపై ఆయన సమీక్షించారు. అన్నమయ్య సాహిత్యాన్ని కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు, యువతకు అన్నమయ్య కీర్తనలపై మక్కువ పెంచేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందించాలన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సరి కొత్త కార్యక్రమాలను ప్రారంభించాలని ఆదేశించారు.ఈ నెల 31న నిర్వహించనున్న హరికథ వైభవం కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి ప్రాజెక్ట్‌కు ఈవెంట్స్‌తో కూడిన వార్షిక క్యాలెండర్ సిద్ధం చేయాలని, గిరిజన ప్రాంతాల్లో శ్రీనివాస కల్యాణాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ద్వారా అన్నమయ్య కీర్తనలను సోషల్ మీడియాలో ప్రచారం చేసి యువతకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జేఈఓ వీరబ్రహ్మం, ఇతర ప్రాజెక్టుల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న టీటీడీ ఈఓ

నేటి నుంచి 'మహతి'లో సంగీత విభావరి

తిరుపతి కల్చరల్: తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో 356వ కార్యక్రమంలో భాగంగా శని, ఆదివారం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి మహతి కళాక్షేత్రంలో శృతిలయలు సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఆ సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకులు తమ గానంతో ఉర్రూతలూగిస్తారని, సంగీతప్రియులు, భాషాభిమానులు, కళాకారులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో తిరుపతి ఫిలిం సొసైటీ అధ్యక్షుడు వైఎస్.బాబు, కార్యదర్శి సీఆర్‌కే.శేషగిరిరావు, కోశాధికారి యు.ప్రసాద్‌రావు, ఉపాధ్యక్షుడు ఎస్.బుజ్జిబాబు, అనసూయ, గుల్జర మేరిజాయ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

నియామకం

తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుచానూరు పంచాయతీ అధ్యక్షుడిగా ఏ.మోతిరాజ్‌ను నియమిస్తూ ఆ సంఘ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు గౌడ్, సోమశేఖర్ ఆచారి శుక్రవారం నియామక పత్రం అందజేసి అభినందించారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని విస్తరించడంతో పాటు అన్ని కమిటీలను ఏర్పాటు చేసి మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మధు మార్గచార్యుడు, బీసీ సంఘ నేతలు పాల్గొన్నారు.




మోతిరాజ్‌కు నియామక పత్రం ఇస్తున్న బీసీ సంఘ నేతలు

రంగంపేటలో పడకేసిన పారిశుద్ధ్యం

చంద్రగిరి: మండలంలోని ఏ.రంగంపేట మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యం లోపించింది. ముఖ్యంగా ఏ.రంగంపేట, హరిజనవాడ, కృష్ణాపురం, యాదవవీధిలో పలు కళాశాలలు, హాస్టళ్లు ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఏ.రంగంపేటలో వ్యర్థాలు, మట్టి, మురుగు నీరు రోడ్లపైకి చేరింది. వాటిని తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. వర్షపు నీరు సైతం ఇళ్ల ముందు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది రాత్రిళ్లు దాడి చేస్తున్నాయని పేర్కొంటున్నారు. పంచాయతీలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, వ్యర్థాలను తొలగించాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.



దేవేంద్రపిళ్లైకుపురస్కారం



తిరుపతి కల్చరల్: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విశ్రాంత అధ్యాపకుడు, ప్రముఖ భరతనాట్య గురువు డాక్టర్ కే.దేవేంద్ర పిళ్లైను తెలుగు భాషా పురస్కారం వరించింది. శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో ఆయన ఈ పురస్కారం స్వీకరించారు.

ఘనంగా 'నేషనల్ స్పోర్ట్స్ డే'



నివాళులు అర్పిస్తున్న క్రీడాప్రతినిధులు, క్రీడాకారులు

తిరుపతి రూరల్ : జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకునిపద్మావతి మహిళా వర్సిటీలో వీసీ వి.ఉమా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రిజిస్ట్రార్ ఎన్.రజిని, డీన్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ వాణి, డీన్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ సుధ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.సరోజిని పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటీలో..

తిరుపతి సిటీ: ఎస్వీ వేదిక్ వర్సిటీలో విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. వీసీ రాణిసదాశివమూర్తి, రిజిస్ట్రార్ భాస్కరుడు, అధ్యాపకులు, విద్యార్థులుపాల్గొన్నారు.

ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో..

తిరుపతి సిటీ: ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జునరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ముస్తాక్ అహ్మద్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



ధ్యాన్ చంద్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వీసీ ఉమ

ధ్యాన్‌చంద్‌కు నివాళి

తిరుపతి కల్చరల్: జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ధ్యాన్‌చంద్ విగ్రహానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, సెట్విన్ సీఈఓ మోహన్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు సెట్విన్ సీఈఓ, తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి శశ్భాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, శివప్రసాద్, ఎన్ఐఎస్ శిక్షకులు ఇ.గోపి, పి.వినోద్, హిందూజ, బి.సాయి, సుమతి, ఆది, హరి, ప్రేమ్‌నాథ్, తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధి గోపినాయుడు, ఫుట్‌బాల్ అసోసియేషన్ రెడ్డెప్ప, బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి కైలాష్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పాకాలలో.



వేదిక్ వర్సిటీలో క్రీడా పోటీలో తలపడిన గురువులు, విద్యార్థులు

పాకాల : మండలంలోని మొగరాల జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం సుమలత మాట్లాడుతూ విద్యార్థులు హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్, గిడుగు రామ్మూర్తి పంతుల సేవలను స్మరించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. టీచర్లు వనపర్తి వెంకటసిద్ధులు, ఆదికేశవులు, విమలా విక్టోరియా, నీరజ, బాబు, రామ్మూర్తి, సుల్తాన్, ప్రమోదిని, శైలజ, మోహనరావు, హరి పాల్గొన్నారు.



పాకాల: మొగరాలలో..